# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 58 పేజీలు - 6 మంగళవారం 21 జనవరి 2025


## తెలంగాణలో బీర్ల సరఫరా పునరుద్ధరణ

**- ప్రకటన విడుదల చేసిన యూబి సంస్థ**

**తొలిఅక్షరం/హైదరాబాద్, జనవరి 20:** తెలంగాణలో అతిపెద్ద బీర్ల తయారీ సంస్థ యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ (యూబీఎల్) సంస్థ బీర్ల సరఫరాను పునరుద్ధరించింది. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రభుత్వ హామీతో బీర్ల సరఫరాను పునరుద్ధరిస్తున్నట్లు పేర్కొంది. ధరల పెంపు, బకాయిలపై ప్రభుత్వమే నిర్ణయం తీసుకుం టుందని తెలిపింది.గత రెండేళ్ల నుంచి రూ.702 కోట్ల బకాయిల్ని కార్పొరేషన్ విడుదల చేయకపోవడం, బీరు మూల ధరను సవరించాలని ఎన్నిసార్లు విన్నవించినా ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో బీర్ల సరఫరాను యూబీఎల్ నిలిపివేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో ఆరు బీర్ల తయారీ సంస్థలున్నా మార్కెట్లోకి వచ్చే వాటిలో 75 శాతం వాటా యూబీఎల్‌దే. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడింది. దీంతో మద్యం ధరల పెంపు అంశంపై హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఓ కమిటీని ఏర్పాటు చేసింది.



## దావోస్‌లో ఇద్దరు తెలుగు సిఎంల భేటీ

**తొలిఅక్షరం/హైదరాబాద్, జనవరి 20:** స్విట్జర్లాండ్ లోని దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్తుకు తెలుగు రాష్ట్రాల నుంచి ఇద్దరు సీఎంలు మంత్రులు హాజరయ్యారు. మంత్రులతో కలిసి దావోస్ పర్యటనకు వెల్లిన సమయంలో అరుదైన కలయిక జరిగింది. జ్యూరిచ్ చేరుకున్న ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం..

వివరాలు 2లో

## దావోస్ చేరుకున్న సిఎం రేవంత్ బృందం

**- పెట్టుబడులు లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం**



**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి20:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం దావోస్ చేసుకుంది. ఆయనవెంట ఐటిశ్ఖాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఐటి సెక్రటరీ జయేశ్ రంజన్ ఇతర ప్రతినిధులు ఉన్నారు. సింగపూర్ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని ఆదివారం రాత్రి దావోస్ పర్యటనకు బయలు దేరింది. దావోస్‌లో నాలుగు రోజుల పాటు జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికగా తెలంగాణకు ఉన్న సానుకూలతలను చాటి చెప్పి పెట్టుబడులను తెచ్చే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి బృందం దావోస్ పర్యటనకు వెళ్లింది. పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యంగా

వివరాలు 2లో

## అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణం

- ప్రమాణం చేయించిన సుప్రీం ప్రధాన న్యాయమూర్తి
- తొలుత ప్రమాణం చేసిన ఉపాధ్యక్షుడు జెడి వాన్స్
- హాజరైన విదేశాంగ మంత్రి జైశంకర్...ముఖేశ్ అంబానీ



**తొలిఅక్షరం/వాషింగ్టన్, జనవరి 20:** అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేశారు. వాషింగ్టన్‌లోని క్యాపిటల్ హిల్ రోటుండాలో అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి ప్రపంచ దేశాలకు చెందిన పలు వురు అగ్రనేతలు, పారిశ్రామిక, టెక్ దిగ్గజాలు,

వివరాలు 2లో

## సఫాయి అన్నకు సలాం కొట్టిన ఒకే ఒక్కడు కేసీఆర్

- కేసీఆర్ పాలనలో హ్యాపీగా కార్మికులు
- మూడుసార్లు జీతాలు పెంచిన దేవుడు కేసీఆర్
- అంగన్‌వాడీల జీతం రూ. 4500 ఉంటే రూ. 13650కు పెంచాం : మాజీ మంత్రి కేటీఆర్



**తొలిఅక్షరం/హైదరాబాద్, జనవరి 20:** ఈ రాష్ట్రంలో పని చేసే కార్మికుల అభివృద్ధి కోసం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. సఫాయి అన్న.. నీకు సలాం అన్న సీఎం ఈ దేశంలో ఎవరూ లేరు.. కేవలం కేసీఆర్ మాత్రమే అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ వ ా ట్ల ా డా ర ం . కేసీఆర్ హమాలీలు, ఆటో డ్రైవర్ల కోసమే కాదు.. అందరి కోసం పని చేశారు. కార్మికుల ఇబ్బందులు, చికాకులు పరిష్కరించేందుకు కేసీఆర్ ఎంతో కృషి చేశారు. జీహెచ్ఎంసీలో సఫాయి కార్మికులకు మూడు సార్లు జీతాలు పెంచారు. తెలంగాణ ఏర్పడక ముందు నాటి ప్రభుత్వాలు అంగన్‌వాడీ టీచర్లను గుర్రాలతో తొక్కించారు. కానీ కేసీఆర్ ప్రభుత్వం వారిని పెద్ద మనసుతో ఆశీర్వదించింది. అంగన్‌వాడీల జీతం రూ. 4500 ఉంటే రూ. 13650కు పెంచారు. మినీ అంగన్‌వాడీలకు రూ. 2200 ఉంటే రూ.7800 చేశారు. ఇటీవల హైదరాబాద్ నగరంలో ఆశా వర్కర్ల పట్ల పోలీసుల అసభ్యంగా ప్రవర్తించారు.

వివరాలు 2లో



## రాహుల్ గాంధీకి ఊరట

- క్రిమినల్ కేసు విచారణను నిలిపివేసిన సుప్రీంకోర్టు

**తొలిఅక్షరం/న్యూఢిల్లీ,జనవరి 20:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి భారీ ఊరట లభించింది. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షా, బీజేపీపై చేసిన వ్యాఖ్యలకు గానూ దాఖలైన పరువు నష్టం కేసులో ఆయనపై క్రిమినల్ విచారణను సుప్రీంకోర్టు నిలిపివేసింది. 2018 లో బెంగళూరులో జరిగిన విలేకరుల సమావేశంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షాపై రాహుల్ గాంధీ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. అమిత్ షా ఓ హత్య కేసులో నిందితుడని రాహుల్ ఆరోపించారు. ఆ ఘటనలో రాహుల్‌పై క్రమినల్ డిఫమేషన్ కేసు బుక్ చేశారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ కార్యకర్త నవీన్ ఝా పరువు

వివరాలు 2లో

## అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

**- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ: మంత్రి పొన్నం ప్రభాకర్**




**తొలిఅక్షరం/హైదరాబాద్, జనవరి 20:** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసిందని, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియని, చివరి లబ్ధిదారుల వరకు అందిస్తామని

వివరాలు 2లో

## కవితమ్మ డాక్టర్‌కు చూపించుకుంటే మంచిది

- పసుపుబోర్డు వ్యాఖ్యలపై రఘునందన్ రావు సెటైర్లు



**తొలిఅక్షరం/సంగారెడ్డి,జనవరి20:** పసుపు బోర్డు తమ వల్లే వచ్చిందన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సెటైర్లు వేశారు. కవిత మంచి డాక్టర్ కు చూపెట్టుకుని తర్వాత మాట్లాడాలని సూచించారు. జైల్లో ఉన్నప్పుడు కవిత ఆరోగ్యం బాగోలేదని వార్తలు వచ్చాయి... చెల్లె కవిత ఇప్పటికి ఆస్పత్రుల చుట్టూ తిరుగుతుంది... మంచి డాక్టర్ కి చూపిస్తే ఆమె ఆరోగ్యం బాగుపడుతుంది. ఆ తర్వాత ప్రెస్ మీట్ పెడితే బాగుంటుందని రఘునందన్ రావు అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్ కి రైతులు ఎందుకు గుర్తుకు రాలేదని రఘునందన్ రావు ప్రశ్నించారు. ఎర్రవల్లి ఫామ్ హౌస్ చుట్టూ ఉన్న గ్రామాల్లో రైతులు ఆత్మహత్య చేసుకున్నప్పుడు కేటీఆర్ ఎందుకు స్పందించలేదు. అధికారం పోయాక రైతులపై కేటీఆర్ కి ప్రేమ పెరిగి రైతు ధర్నాలు చేస్తున్నాడని విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ హయాం లోనే అంబేద్కర్ కి అవమానం జరిగింది. కాంగ్రెస్ ఐదున్నర దశాబ్దాలు అధికారంలో ఉండి ఏనాడూ అంబేద్కర్ ని గౌరవించలేదు.కేవలం అంబేద్కర్ జయంతి, వర్ధంతులు తప్ప కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమి లేదు. 1950లో

వివరాలు 2లో

## ఇందిరమ్మ ఇళ్ల కోసం మరో అవకాశం

- నేటి నుంచి గ్రామ సభల్లో దరఖాస్తుల స్వీకరణ

**తొలిఅక్షరం/హైదరాబాద్, జనవరి 20:** కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు మరో అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం. 21 నుంచి జరిగే గ్రామ సభల్లో వీటి కోసం అప్లికేష న్లు స్వీకరిం చాలని కలెక్టర్లను ఆదేశించారు సీఎస్ శాంతి కు మారి. దీనికి సంబంధించి గైడ్స్ లైన్స్ తో సర్క్యులర్ పంపిం చారు. గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డులతో పాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో పేర్లు చేర్చడానికి దరఖాస్తులు స్వీకరించాలి. ఒకే కుటుంబం నుంచి వేరే పడ్తున్న కుటుంబాలకు కొత్త కార్డులు ఇచ్చేందుకు అప్లికేషన్లు తీసుకో వాలి. కుటుంబ పెద్దతో పాటు ఇతర కుటుంబ సభ్యుల వివరాలు, వారి ఆధార్ కార్డులు, కులం, మొబైల్ నంబర్, చిరునామా వంటి వివరాలను తీసుకోవాలని గైడ్ లైన్స్‌లో స్పష్టం చేశారు.



## మళ్లీ తెలంగాణలో పడిపోతున్న ఉష్ణోగ్రతలు



**తొలిఅక్షరం/హైదరాబాద్, జనవరి 20:** తెలంగాణ వ్యాప్తంగా చల్లని గాలులు వీస్తున్నాయి. పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యాయి. చలి విపరీతంగా ఉండడంతో ఆయా ప్రాంతాల ప్రజలు వణికి పోతున్నారు. వృద్ధులు, చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు ప్రాంతాల్లో పొగ మంచు కూడా దట్టంగా కురుస్తోంది. దీంతో వాహనదారులు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు వారం రోజుల తర్వాత సోమవారం ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యాయి. హైదరాబాద్ నగర శివార్లతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం ఉదయం వరకు నగర శివార్లలోని మొయినాబాద్‌లో 9.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు కాగా, కుమ్రం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, సంగారెడ్డి, నిర్మల్ జిల్లాల్లో పలు చోట్ల 6.5 డిగ్రీల నుంచి 9 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. రాబోయే మూడు రోజుల పాటు పలు ప్రాంతాల్లో ఈ ఉష్ణోగ్రతలు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. 5 నుంచి 10 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఈ మూడు రోజుల్లో పొద్దున్నే పొగమంచు దట్టంగా కురిసే అవకాశం ఉందని, వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు.

## దావోస్‌లో ఇద్దరు తెలుగు సీఎంల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

అదే ఎయిర్ పోర్టులో అప్పటికే అక్కడ ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. తెలుగు రాష్ట్రాల ఇద్దరు సీఎంలు, మంత్రులు ఒకే చోట కలిసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. చిత్రంలో సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రులు లోకేష్, శ్రీధర్ బాబు, కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహననాయుడు ఉన్నారు. మంత్రి శ్రీధర్ బాబు భుజంపై చేతులేసి.. షేక్ హ్యాండ్ ఇస్తున్నారు సీఎం చంద్రబాబు. ఉదయం జ్యూరిచ్ ఎయిర్ పోర్టులో వీళ్ల మీటింగ్ జరిగింది.తెలుగు రాష్ట్రాలకు పెట్టుబడులపై లక్ష్యంగా.. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, అధికారుల బృందం దావోస్ లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరైంది.

## రాహుల్ గాంధీకి ఊరట

(మొదటి పేజీ తరువాయి)

నష్టం కేసు దాఖలు చేశారు. దీనిపై ట్రయల్ కోర్టు విచారణ జరిపింది. విచారణ సందర్భంగా వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలన్న రాహుల్ అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. దీంతో రాహుల్.. జార?ండ్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, ఈ విషయంలో జోక్యం చేసుకోవడానికి జార?ండ్ కోర్టు నిరాకరించింది. దీంతో రాహుల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. క్రిమినల్ పరువునష్టం కేసుకు సంబంధించి ట్రయల్ కోర్టులో తనపై విచారణను రద్దు చేయాలని క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన దేశ అత్యున్నత న్యాయస్థానం.. ట్రయల్ కోర్టులో ఈ కేసు విచారణపై స్టే విధించింది. ఈ మేరకు జార్ఖండ్ ప్రభుత్వానికి, బీజేపీ నేత నవీన్ ఝూకు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా సమాధానాలు ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది.

## యాదాద్రీశుడి ఆదాయం రూ.4,17,13,596

**తొలిఅక్షరం/యాదగిరిగుట్ట,జనవరి20:** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.4,17, 13,596 లు చేకూరింది.గత 47 రోజులుగా వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు హుండీలలో సమర్పించిన నగదు, నగల కానుకల లెక్కింపు పర్వం దేవస్థానం చేపట్టింది. కొండకింద ఆధ్యాత్మిక వాడలోని శ్రీసత్య నారాయణస్వామి వ్రత మండపంలో సోమవారం చేపట్టిన లెక్కింపులో ఆలయ ఉద్యోగులు,కల్యాణకట్ట సిబ్బంది,అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు,భక్తులు,మహిళా సేవ సమాఖ్య బృందాలు పాల్గొన్నాయి. కొనసాగిన లెక్కింపులో నగదు రూ.4,17, 13,596, మిశ్రమ బంగారం 229 గ్రాములు, వెండి7,050 గ్రాములు చేకూరినట్లు ఈవో భాస్కరరావు తెలిపారు. ఎస్పీఎఫ్ జవాన్లు,సీసీ కెమెరాల నిఘా మధ్య ఉదయం నుంచి సాయంత్రం వరకు లెక్కింపు పర్వం కొనసాగింది.

## కవితమ్మ డాక్టర్‌కు చూపించుకుంటే మంచిది

(మొదటి పేజీ తరువాయి)

నామినేటెడ్ ప్రధానిగా ఉన్నప్పుడే జవహర్ లాల్ నెహ్రూ రాజ్యాంగానికి తూట్లు పొడిచారు. రెండోసారి ప్రధానిగా ఇందిరాగాంధీ ఎమ్జగ్గ÷న్సీ తీసుకువచ్చి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని రఘునందన్ రావు విమర్శించారు.

## అమెరికాలో హైదరాబాద్ యువకుడిపై కాల్పులు

**- చైతన్యపురికి చెందిన యువకుడు మృతి**

**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి20:** అమెరికాలో హైదరాబాద్ యువకుడిపై దుండగులు కాల్పులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో చైతన్యపురికి చెందిన రవితేజ మృతి చెందాడు. అతని మరణ వార్త విని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మాస్టర్స్ చదివేందుకు 2022లో రవితేజ అమెరికా వెళ్లినట్లు సమాచారం. దీనిపై ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

## గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024' ప్రకటన

**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి20:** 'గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024' అవార్డులను తెలంగాణ గవర్నర్ కార్యాలయం ప్రకటించింది. ఈ అవార్డులకు ఎంపికైన 8 మంది జాబితాను వెల్లడించింది. వివిధ రంగాల్లో సేవలందించిన వ్యక్తులు, సంస్థలకు ఈ అవార్డులను ప్రదానం చేస్తారు. ఈ నెల 26న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ అవార్డులను అందించనున్నారు. ఈ మేరకు గవర్నర్ కార్యాలయ ముఖ్యకార్యదర్శి దాన కిశోర్ ప్రకటన విడుదల చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు రంగాలకు చెందిన వారికి ఏటా పురస్కారాలు ఇవ్వాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నిర్ణయించారు. పర్యావరణ పరిరక్షణ, దివ్యాంగుల సంక్షేమం, క్రీడలు, సాంస్కృతిక విభాగాల్లో గత ఐదేళ్లుగా ఉత్తమసేవలు అందిస్తున్న వారికి గవర్నర్ ప్రతిభా పురస్కారాలు ఇవ్వనున్నారు. సంస్థలు, వ్యక్తులకు వేర్వేరు కేటగిరీ ల్లో ఈ అవార్డులు ఉంటాయి. అవార్డు కింద రూ.2 లక్షలు, జ్ఞాపిక ఇవ్వనున్నారు. అవార్డుకు ఎంపికైన వారిలో ..దుశర్ల సత్యనారాయణ, అరికపూడి రఘు, పారా ఒలింపిక్ విజేత జీవాంజి దీప్తి, ప్రొఫెసర్ ఎం.పాండురంగారావు, పి.బి.కృష్ణ భారతికి సంయుక్తంగా, ధ్రువాంశు ఆర్గనైజేషన్, ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి, ఆదిత్య మెహతా ఫౌండేషన్, సంస్కృతి ఫౌండేషన్ ఉన్నాయి.

## అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

అతిరథ మహారథులు హాజరయ్యారు. వీరందరి సమక్షంలో అగ్రరాజ్యం 47వ అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణస్వీకారం చేశారు. గతేడాది నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన 78 ఏళ్ల ట్రంప్ చేత అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జాన్ రాబర్ట్స్ ప్రమాణం చేయించారు. 1861లో అబ్రహాం లింకన్ ప్రమాణ స్వీకారం చేయడానికి ఉపయోగించిన బైబిల్, తన బైబిల్‌ను చేతిలో పట్టుకొని ట్రంప్ బాధ్యతలు స్వీకరించారు. ట్రంప్ కంటే ముందు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రమాణ స్వీకారం చేశారు. దేశ, విదేశీ అతిథులతో క్యాపిటల్ హిల్ రోటుండా కిటకిటలాడింది.ప్రమాణస్వీకారోత్సవానికి ముందు జో బైడెన్‌ను కలిసేందుకు ట్రంప్ శ్వేత సౌధానికి వెళ్లగా.. ఆయనకు బైడెన్ దంపతులు సాదరస్వాగతం పలికారు. పరస్పరం కరచాలనం చేసుకున్నారు. అనంతరం శ్వేతసౌధం నుంచి వాషింగ్టన్ డీసీ క్యాపిటల్ హిల్‌లోని రోటుండా ఇండోర్‌లో జరిగే ప్రమాణస్వీకారోత్సవానికి జో బైడెన్, ట్రంప్ ఒకే వాహనంలో వెళ్లారు. భారత్ తరఫున ఈ ప్రమాణస్వీకారోత్సవానికి కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ తరఫున హాజరైన జైశంకర్.. ట్రంప్‌నకు మోదీ రాసిన లేఖను అందజేసారు. మెరికా అధ్యక్షుడి ప్రమాణస్వీకార వేడుకకు భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించే అరుదైన గౌరవం తనకు దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేడుకకు ముకేశ్ అంబానీ దంపతులు సైతం హాజరయ్యారు. పలువురు అమెరికా మాజీ అధ్యక్షులు సతీసమేతంగా ఈ వేడుకకు విచ్చేశారు. బిల్ క్లింటన్, హిల్లరీ క్లింటన్, జార్జి డబ్ల్యూ బుష్, లారా బుష్ తదితరులు విచ్చేశారు. బరాక్ ఒబామా హాజరైనప్పటికీ మిచెల్లీ ఒబామా మాత్రం ఈ వేడుకకు రావడంలేదని ముందే ప్రకటించారు. అమెరికా సుప్రీంకోర్టుకు చెందిన తొమ్మిది మంది జడ్జిలు ఈ వేడుకకు హాజరయ్యారు. ట్రంప్ క్యాబినెట్‌లో చోటు దక్కించుకున్న నేతలతో పాటు వివేక్ రామస్వామి, టెస్లా అధిపతి ఎలాన్ మస్క్, జెఫ్ బెజోస్, మార్క్ జుకర్ బర్గ్, టిమ్ కుక్, సుందర్ పిచాయ్ తదితరులు పాల్గొన్నారు.

## దావోస్ చేరుకున్న సిఎం రేవంత్ బృందం

(మొదటి పేజీ తరువాయి)

దావోస్‌లో రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగుతుంది. ప్రపంచ అగ్రశ్రేణి పరిశ్రమలు, సంస్థల అధినేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీకానున్నారు. పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసేందుకు దావోస్ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. గత ఏడాది దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం సమీకరించింది. ఈసారి అంతకు మించి పెట్టుబడులను తేవడమే లక్ష్యంగా తమ పర్యటన కొనసాగుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల అధికారులతో సమీక్షలో వెల్లడించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులతో అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు హైదరాబాద్ అడ్డాగా మారింది. ఐటీ, ఏఐ, ఫార్మా, తయారీ రంగాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలతోపాటు ఇటీవల ప్రకటించిన పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి విధానం (క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ)పై ప్రముఖ కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. గత ఏడాది దావోస్ పర్యటనతోపాటు అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. కాగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో మరో భారీ ఐటీ పార్కు ఏర్పాటు కానుంది. రూ.450 కోట్లతో కొత్త ఐటీ పార్కును ఏర్పాటు చేసేందుకు సింగపూర్‌కు చెందిన క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ ముందుకు వచ్చింది. సుమారు 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక సౌకర్యాలతో ఈ ఐటీ పార్కును ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. దావోస్ వేదికగా మంగళవారం నుంచి నాలుగు రోజులపాటు జరిగే 'ప్రపంచ ఆర్థిక ఫోరం' వార్షిక సదస్సులో ఈ బృందం పాల్గొననుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కంపెనీలు ఈ సదస్సుకు హాజరు కానున్న నేపథ్యంలో.. ఆ వేదికపై తెలంగాణలో కంపెనీల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను వివరించి, హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా పరిచయం చేయనున్నారు.

# సఫాయి అన్నకు సలాం కొట్టిన ఒకే ఒక్కడు కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ రెడ్డి మాదిరిగానే పోలీసులు కూడా ప్రవర్తించారు. ఆశావర్కర్లకు జీతాలు రూ. 2500 ఉంటే రూ. 9750 దాకా తీసుకువెళ్లాం. ఉపాధి హామీలో పని చేసే ఫీల్డ్ అసిస్టెంట్లకు కూడా జీతాలు పెంచినం. అన్ని రంగాల్లో పని చేసే కార్మికులను గుండెల్లో పెట్టుకున్నామని కేటీఆర్ తెలిపారు. హోంగార్డుల విషయం బాధాకరం. మొన్న ఒక హోంగార్డు కలిసి కళ్లల్లో నీళ్లు పెట్టుకున్నడు. రూ. 9 వేలు ఉండే జీతాన్ని రూ. 25 వేలు చేసిండు కేసీఆర్.. ఆయన దేవుడు. ఎందుకు ఓడగొట్టారు. ఆయన ఉంటే మాకు ఇంకా లాభం జరిగేది. పోలీసులతో సమానంగా పే స్కేలు వచ్చేది.. మూడు పూటల అన్నం తింటున్నాం అంటే కేసీఆర్ పుణ్యమే అని ఆ హోంగార్డు చెప్పి బాధపడ్డాడని కేటీఆర్ గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 73 శాతం వేతనాలు పెంచారు. దేశంలో అత్యధిక జీతాలు పొందుతున్న ఉద్యోగులు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులే. ఇది చిన్న విషయం కాదు. కాంట్రాక్టర్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పీఆర్సీ వర్తింపజేశాం. అలాగే నాలుగున్నర లక్షల మంది బీడీ కార్మికులకు పెన్షన్లు ఇచ్చాం. 26 లక్షల మంది ప్రయివేటు డ్రైవర్లకు 5 లక్షల జీవిత బీమా ఇచ్చారు కేసీఆర్. వైద్య రంగం, మున్సిపల్ రంగంలో జీతాలు పెంచుకుంటూ పోయామని కేటీఆర్ తెలిపారు.

## మైనింగ్‌కు వ్యతిరేకంగా గ్రామస్థుల పోరుబాట

**● మైలారం గ్రామంలో ఆందోళనకు దిగిన స్థానికులు**

**● ఆందోళనకారుల అరెస్ట్‌తో గ్రామంలో ఉద్రిక్తత**



**తొలిఅక్షరం/నాగర్ కర్నూల్, జనవరి20:** నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూర్ మండలం మైలారంలో గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. 'మైనింగ్ వద్దు.. గుట్ట ముద్దు' అనే నినాదంతో రైతులు నేటి నుంచి రిలే నిరాహార దీక్షలకు సన్నద్ధమయ్యారు. దీంతో పోలీసులు ముందస్తుగా పలువురు రైతులు, స్థానికులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తమ గ్రామానికి చెందిన రైతులను అక్రమంగా అరెస్ట్ చేశారని, వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ? గ్రామస్తులు పెద్ద ఎత్తున మహిళలు, రైతులు రోడ్డుపైకి చేరి నిరసనకు దిగారు. అరెస్టు చేసిన రైతులను వెంటనే విడుదల చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. పురుగుల మందు డబ్బాతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన ఉధృతం చేశారు. గ్రామంలోనికి పోలీసులను రానీయకుండా ముళ్లకంచెలు వేశారు. మైలారం గ్రామస్తులు చేపట్టిన ఈ ఆందోళనకు మద్దతు తెలపడానికి హైదరాబాద్ నుండి బయలుదేరి వచ్చిన పౌరహక్కుల నేతలు ప్రొఫెసర్ హరగోపాల్, గడ్డం లక్ష్మణ్ లను కూడా పోలీసులు వెల్దండ వద్ద అడ్డగించి అరెస్టు చేసి పీఎస్‌కు తరలించారు. దీంతో మైలారం గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. మైనింగ్ కు వ్యతిరేకంగా గ్రామస్తుల నిరసన కొనసాగుతోంది. అయితే రైతులు, గ్రామస్తులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. అక్రమ అరెస్టులు ఆపాలంటూ గ్రామస్తులు డిమాండ్ చేసారు. గ్రామానికి పోలీసులు రాకుండా కంచె ఏర్పాటు చేశారు. మైలారం గ్రామంలో ఉండే గుట్టపై క్వార్ట్జ్ ఖనిజాలను మైనింగ్ చేసేందుకు అనుమతులు లభించాయి. ఈ నేపథ్యంలో గత కొంత కాలంగా అక్కడ మైనింగ్ జరుగుతోంది. అనుమతుల నియమాలకు వ్యతిరేకంగా ఈ మైనింగ్ జరుగుతోందని పేర్కొంటూ గ్రామస్తులు గత కొద్ది రోజులుగా ఆందోళన చేపట్టారు. మైనింగ్‌పై ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ జరగలేదని, గ్రామ తీర్మానం కూడా ఫేక్‌గా సృష్టించి మైనింగ్ జరుపుతున్నారని గ్రామస్తులు ఆందోళన చేస్తున్నారు.ఈ ఆందోళన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించేందుకు ఇటీవల హైదరాబాద్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి ప్రొఫెసర్ హరగోపాల్ కూడా సంఘీభావం తెలిపారు. దీంతో సోమవారం నుంచి రిలే నిరాహారదీక్షలు చేపట్టాలని గ్రామ సభ తీర్మానించింది. దీనికి హరగోపాల్‌ను ముఖ్య అతిథిగా పిలిచారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు సోమవారం తెల్లవారుజాము 4 గంటలకు గ్రామానికి వచ్చి నిరసనకారులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. మహిళలు గ్రామంలో రోడ్డుకు అడ్డంగా కంచె వేసి పోలీసులు రావద్దంటూ మహిళలు పురుగుల మందు డబ్బాలు పట్టుకుని నిరసన చేపట్టారు. చాలా కాలంగా మైనింగ్‌కు వ్యతిరేకంగా గ్రామస్తులు పోరాటం చేస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో మైలారం గ్రామంలో సోమవారం తెల్లవారుజాము నుంచి ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. మైలారం మైనింగ్ వెలికితీత కార్యక్రమాన్ని నిలిపివేయాలని గత మూడు నెలలుగా ఆ గ్రామస్తులు శాంతియుత పోరాటం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం మైలారం గ్రామ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో రైతులు, ప్రజలు రిలే నిరాహార దీక్షలకు పూనుకున్నారు. దీంతో పోలీసులు గ్రామానికి చేరుకొని మహిళలను, రైతులను అరెస్ట్ చేశారు. అలాగే అచ్చంపేటలో ఉన్న మైలారం గ్రామ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడిని కూడా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది.

# అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మంత్రి డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి తో కలిసి జిహెచ్ఎంసి హైదరాబాద్ నగర పరిధిలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పురోగతిపై జిహెచ్ఎంసి కమిషనర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రేషనింగ్ అధికారి జిల్లా సరఫరా అధికారికి జోనల్ కమిషనర్లు, ఆయా ఉన్నతాధికారులతో సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కోసం ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇంటి స్థలం ఉన్న వారితో పాటు ఇంటి స్థలం లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు అందించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డులకు ఇప్పటి వరకు దరఖాస్తు చేయనివారు వార్డు సభలలో దరఖాస్తు చేసుకోవచ్చని, వార్డు సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు గతంలో ప్రజాపాలన సేవా కేంద్రాలలో వచ్చిన దరఖాస్తులను, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. రేషన్ కార్డుల మంజూరికి గాను దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతు ందని మంత్రి స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో ప్రజలకు స్పష్టంగా అవగాహన కల్పించాలన్నారు. అధికారులందరూ టీమ్‌గా పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలాంబర్తి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, అనురాగ్ జయంతి, అపూర్వ చౌహాన్, వెంకన్న, ఉపేందర్ రెడ్డి, రవికిరణ్, అడిషనల్ కమిషనర్ అలివేలు మంగ తాయారు, శివకుమార్ నాయుడు, సంబంధిత అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ మాటలు కోటలు.. చేతలు గల్లీ కూడా దాటవు

**● రాష్ట్రంలో కనీసం జీతాలు కూడా ఇవ్వలేని స్థితి : హరీశ్‌రావు**

**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి20:** సీఎం రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతాయని కానీ చేతలు మాత్రం గల్లీ కూడా దాటదని, ప్రతి నెలా మొదటి తారీఖున ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నామన్న సీఎం, మంత్రుల మాటలు నేతి బీరకాయలో నెయ్యిచందంగా మారాయని అనేకసార్లు రుజువయ్యాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకే కాదు.. మహిళల హక్కులను కాపాడే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన మహిళా కమిషన్ సభ్యులకు గత సంవత్సర కాలం నుంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీతాలు ఇవ్వడం లేదని తాజాగా నా దృష్టికి వచ్చింది అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో మహిళా కమిషన్‌కు రూ. 2 కోట్ల 42 లక్షలు కేటాయించినప్పటికీ విడుదల చేసింది రూ. 20 లక్షలకు మించి లేదు. న్యాయమూర్తులతో సమానంగా వ్యవహరించబడే మహిళా కమిషన్ సభ్యులకే జీతాలు చెల్లించలేక పోతే ఈ ప్రభుత్వం సామాన్య మహిళల హక్కులను ఏ విధంగా కాపాడుతుంది..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. వెంటనే మహిళా కమిషన్ సభ్యుల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని, ఇక నుంచి మొదటి తారీఖునే మహిళా కమిషన్ సభ్యులకు జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కోరుతున్నానని హరీశ్‌రావు తెలిపారు.

## అవినీతిమయంగా రేవంత పాలన

**● బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపణ**



**తొలిఅక్షరం/నిజామాబాద్,జనవరి20:** రేవంత్ ప్రభుత్వ పాలన పూర్తి అవినీతి మయంగా మారిందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. బీజేపీ నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో రాజ్యాంగ సంవిధాన గౌరవ ధివస్‌పై సోమవారం వర్క్ షాప్ నిర్వహించింది. ఈ వర్క్‌షాప్‌లో ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. పసుపు బోర్డు దేశానికే గర్వకారణమని చెప్పారు. పసుపు బోర్డు సాధించిన ఎంపీ ధర్మపురి అరవింద్‌కు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో 13 కుంభకోణాలు జరిగాయని.. వాటిని ఆధారాలతో సహా బయట పెట్టినా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎఫ్.అర్.బి.ఎం పరిధిని దాటి విపరీతంగా అప్పులు చేస్తున్నారని ఆరోపించారు. ఇన్ని అప్పులు చేసినప్పటికీ ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా ఎందుకు పూర్తిగా అమలు చేయలేక పోతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ స్వార్థం కోసం పనిచేస్తే , బీజేపీ ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తుందని ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

## జనం సాక్షి పత్రిక క్యాలెండర్‌ని ఆవిష్కరించిన పిసిసి సభ్యులు సొంటి రెడ్డి



తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 20: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో జనం సాక్షి పత్రిక విలేకరి గన్ను కృష్ణ ఆధ్వర్యంలో ఆ పత్రిక యొక్క 2025 వ,సంవత్సర క్యాలెండర్ ను ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విడుదల చేసిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు భక్తి అశోక్ నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ నర్సంపేట కోర్టు ఏ జి పి అడ్వకేట్ బండి శివకుమార్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు ఈదున్నూరి సాయికృష్ణ,,చల్లా శ్రీపాల్ రెడ్డి,చల్లా పాపిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్,పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్ యన్ యస్ యుఐ బోడ శ్రీకాంత్,వనం ఏకాంతం తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మ కి హాజరైన పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 20:వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కొండవీటి శౌరయ్య కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా దశదినకర్మ కి హాజరై చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి. మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు,ఈదునూరి సాయికృష్ణ,చల్లా శ్రీపాల్ రెడ్డి,చల్లా పాపిరెడ్డి,నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి మూసిన శ్రీనివాస్ ఎన్ ఎస్ యు ఐ బోడ శ్రీకాంత్ నాయక్ తదితరులు చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.

## సైఫ్ కేసులో కోర్టులో ఇద్దరు లాయర్ల మధ్య గొడవ

తొలిఅక్షరం/ముంబై,జనవరి 20 : బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి చేసిన వ్యక్తిని ముంబై పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం మధ్యాహ్నం ముంబై మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ముందు నిందితుడిని హాజరుపరిచారు. ఈ సందర్భంగా కోర్టులో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. నిందితుడు షెహజాద్ మహమ్మద్ తరఫున వాదించేందుకు ఇద్దరు లాయర్లు గొడవపడ్డారు. దీంతో న్యాయమూర్తి వారిద్దరి మధ్య సయోధ్య కుదిర్చారు. ఇంతకూ ఏం చేశారంటే.. సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడిచేసిన కేసులో నిందితుడు షరీఫుల్ ఇస్లాం షెహజాద్ మహమ్మద్ రోహిల్లా అమీన్ ఫకీర్ (30)ను ఆదివారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. బంగ్లాదేశ్‌కు చెందిన అతడిని థాణేలో అటవీ ప్రాంతంలో ఉన్న ఒక లేబర్ క్యాంప్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి ముంబైకి తరలించారు. అనంతరం భారీ బందోబస్తు నడుమ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరపరిచారు. నిందితుల బోనులో నిలబడి ఉన్న షెహజాద్‌ను.. పోలీసులపై ఏమైనా ఫిర్యాదులు ఉన్నాయా అంటూ న్యాయమూర్తి ప్రశ్నించారు. దానికి అతడు వ్యతిరేకంగా సమాధానం ఇచ్చాడు. ఈ క్రమంలో షెహజాద్ వద్దకు వెళ్లిన ఓ లాయరు.. అతని తరఫున తాను వాదిస్తానంటూ వకాలత్ పత్రంపై సంతకం చేస్తున్నాడు. అంతలోనే మరో న్యాయవాది కూడా నిందితుని వద్దకు వెళ్లి తాను వకాల్తా పుచ్చుకుంటానంటూ సంబంధిత పత్రాలపై సంతకం కోసం ప్రయత్నించాడు. దీంతో ఇద్దరు లాయర్లు కోర్టు హాలులోనే వాదులాడుకున్నారు. దీంతో జోక్యం చేసుకున్న న్యాయమూర్తి.. ఇద్దరూ ఒక టీమ్‌గా అతని తరఫున వాదనలు వినిపించవచ్చని తెలిపారు. దానికి ఆ ఇద్దరు లాయర్లు కూడా సమ్మతించారు. కాగా, నిందితుడికి న్యాయస్థానంలో హాజరుపర్చగా ఐదు రోజుల పోలీస్ కస్టడీకి పంపిందని, ఈ దాడి వెనుక అంతర్జాతీయంగా ఏదన్నా కుట్ర ఉందా అన్న కోణంలో కేసు దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు. బంగ్లాదేశ్ నుంచి ఐదు నెలల క్రితం భారత్‌కు అక్రమంగా వచ్చిన నిందితుడు తన పేరును విజయ్ దాస్‌గా మార్చుకున్నాడు. తర్వాత హౌస్ కీపింగ్ సహా చిన్నచిన్న పనులు చేసేవాడు. ఆ ఇల్లు నటుడు సైఫ్ అలీఖాన్‌దని తనకు తెలియదని, కేవలం చోరీ కోసమే అందులో ప్రవేశించినట్టు నిందితుడు తెలియజేసినట్టు పోలీస్ వర్గాలు వెల్లడించాయి.

## మోడీ సర్కార్ వ్యవసాయ మార్కెట్ల రద్దు కుట్రలను ఎదిరిద్దాం

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి



తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి20: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన వ్యవసాయ మార్కెట్ల విధానాన్ని వ్యతిరేకిస్తామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు.సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా సోమవారం తొర్రూర్ పట్టణ. కేంద్రంలోని అమ్మాపురం రోడ్డు వద్ద అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో నూతన మార్కెట్ ముసాయిదా ప్రతులను దగ్ధం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ...ఢిల్లీలో రైతాంగం మూడు వ్యవసాయ నల్ల చట్టాలను అమలు చేయద్దని 13 నెలలు పోరాడితే రద్దు చేస్తామని మాట తప్పిన మోడీ ఆ రైతాంగ పోరాటాన్ని అవమానపరచడమేనని అన్నారు.రైతాంగానికి క్షమాపణలు చెప్పిన దేశ ప్రధాని మోడీ చట్టాలను అవే చట్టాలను దొడ్డిదారిలా అమలకు పూనుకోవటం సరికాదని అన్నారు.వ్యవసాయ రంగం మీద 65 శాతం మంది ప్రజలు ఆధారపడిన రైతు పండించిన పంటను గిట్టు మార్కెట్లో అమ్ముకోవడానికి వ్యవసాయ మార్కెట్ల ప్రైవేటీకరణ దేశ ఆహార భద్రతపై తీవ్ర ప్రభావం చూపుతోందని అన్నారు.కార్పొరేటు బహుళ జాతి కంపెనీలకు ఆరుగాలం కష్టపడ్డ రైతు తమ పంటలను విధి లేక అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే దేశ సర్వసంపదలను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్తూ ప్రజలను మతం మత్తులోకి దించి దేశద్రోహానికి మోడీ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు.అదానీ అంబానీ లాంటి దేశ సంపదను దోచుకుంటున్న కార్పొరేట్ వ్యక్తులకు మోడీ సర్కార్ అనుకూల విధానం కై చేస్తున్న కుట్రలను ఎదిరిద్దామని ఆయన పిలుపునిచ్చారు.నేడు ఢిల్లీ చుట్టుపక్కల రైతాంగం తమ నిరసన తెలియజేస్తుంటే వారిపై శత్రుదేశాల సైన్యంతో యుద్ధం చేసిన విధంగా అన్నదాతలపై విరుచుకుపడటం అత్యంత అనాగరిక చర్య అని అన్నారు.వ్యవసాయ మార్కెట్ల విధానము సాయిదానం విరమించుకోకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఈ నూతన వ్యవసాయ మార్కెట్ల ముసాయిదాను వ్యతిరేకిస్తూ అసెంబ్లీ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.దేశ ఆహార భద్రతకు వ్యవసాయ రంగానికి గుడ్డలు పెట్టు లా మారిన దీనిని అందరూ ముక్తకంఠంతో నిరసించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం తొర్రూరు మండల అధ్యక్షులు గజ్జి యాకయ్య,డివిజన్ నాయకుడు ధారావత్ దేవ,బాలు,వెంకన్న,బిక్షం, వెంకటయ్య,లింగయ్య,సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి హైస్కూల్‌లో సైబర్, వాట్సప్ నేరాలపై అవగాహన

- నెక్కొండ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహేందర్ రెడ్డి
- క్రాంతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీరాముల నాగేశ్వర్






తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 20: వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని క్రాంతి హై స్కూల్ చంద్రుగొండ లో ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు సవివరంగా వివరించిన నెక్కొండ మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎస్సై ) మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో క్రాంతి స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ రాముల నాగేశ్వర్, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయ బృందం తో పాటు నెక్కొండ మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని సిబ్బంది,ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థిని, విద్యార్థులకు ప్రస్తుతం జరుగుతున్నటువంటి సెల్ ఫోన్ ద్వారా మరియు సమాచార మాధ్యమాల ద్వారా జరుగుతున్న మోసాల పట్ల, విద్యార్థినీ విద్యార్థులను ,విద్యార్థి తల్లిదండ్రులను అప్రమత్తులుగా ఉండాలని సెల్ఫోన్ ద్వారా ఇలాంటి అవకతవకలకైనా గురైతే వెంటనే 100 కు డయల్ చేసి సమాచారం అందించాల్సిందిగా కోరనైనది, అంతకంటే ముందు ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థులు అప్రమత్తంగా ఉండి ఫోన్ కాల్స్ ద్వారా గాని వాట్సాప్ లో గాని తమ ఇంస్టాగ్రామ్ లో గాని ఎలాంటి చర్యలకు పాల్పడకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థులకు సవివరంగా తెలియచేయడం జరిగింది,చదువుకునేటువంటి ప్రతి విద్యార్థిని, విద్యార్థులు గ్రామీణ ప్రాంతానికి సంబంధించిన వాళ్ళు కనుక వ్యవసాయ రంగం లో ఉన్నటువంటి తల్లిదండ్రులను కూడా ఈ యొక్క సైబర్ నేరల పట్ల అప్రమత్తంగా విద్యార్థిని, విద్యార్థులే చూసుకోవాలని సభ ముఖంగా తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా అమ్మాయిలు ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్,వాట్సాప్ లలో వారి యొక్క పర్సనల్స్ ను ఇలాంటి ఫోటోలను గాని లేదా ఇమేజెస్ గాని డి పి లను గాని షేర్ చేయొద్దని వివరించారు .ప్రస్తుతం ఉన్న సైబర్ నేరగాళ్లు సమాజంలో నేర చరిత్ర కలిగినటువంటి వారికి స్థానం కల్పించేది ఈ యొక్క వాట్సాప్, ఇంస్టాగ్రామ్ లే అని అది పోలీస్ స్టేషన్ దాకా వచ్చేసరికి అంతా అయిపోతుందని,ఆ విధంగా జరగకుండా మీరు ముందు జాగ్రత్తగా ఉండి సెల్ఫోన్ జాగ్రత్తగా ఉపయోగించడంతోపాటు అదేవిధంగా మైనర్ అయినటువంటి వాళ్ళు బైకులను రైడింగ్ చేసేటటువంటి తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. గ్రామంలో కూడా సక్రమంగా ఉపయోగించాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేని వాళ్ళు వాహనాన్ని నడపకూడదని మైనరు లైన విద్యార్థిని, విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులు మరియు క్రాంతి హై స్కూల్ ఉపాధ్యాయ బృందం నెక్కొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## మంచు మనోజ్‌కు షాక్

- మోహన్‌బాబు వల్లే బాగుపడ్డామని హాస్టల్ యజమానులు వెల్లడి



తొలిఅక్షరం/హైదరాబాద్: మంచు మనోజ్‌కు తిరుపతి ఏ రంగంపేట హాస్టల్ యజమానులు షాక్ ఇచ్చారు. తమకు ఎలాంటి సమస్యలు లేవని.. పైగా మోహన్ బాబు విద్యాసంస్థల వల్లే తాము బాగుబడ్డామని తెలిపారు. ఈ మేరకు మంచు మనోజ్‌కు హాస్టల్ యజమానులు లేఖ రాశారు. “మనోజ్ .. మీరు మాకేదో సమస్యలు ఉన్నట్టు అవి మీకు చెప్పినట్లు మీడియాలో మాట్లాడుతున్నారు. హాస్టల్స్ విద్యార్థులకు యాజమాన్యంతో సమస్యలు లేవు.. వర్సిటీల యాజమాన్యంతోనూ విద్యార్థులకు సమస్యలు లేవు. మాకు ఏ సమస్యలు లేవు... ఒకవేళ ఉన్నా వాటిని మోహన్ బాబు, మంచు విష్ణుతో చెప్పుకుంటాం.. వారు మా సమస్యలను సామరస్యంగా పరిష్కరిస్తారు” అని అన్నారు. “మోహన్ బాబు స్థాపించిన విద్యాసంస్థల వల్లే ఈ పాత్రంలో భూముల అభివృద్ధి జరిగింది. పండుగ రోజు మీరు విశ్వవిద్యాలయాల గేటును తన్నటం చూసి ఆశ్చర్యపోయాం.. ఎంతో మందికి ఉద్యోగాలను ఉపాధిని అందించిన విశ్వవిద్యాలయాలవి.. మనోజ్ మీ స్వార్థం కోసం మా బ్రతుకులతో ఆడుకోకండి.. మమల్మి రోడ్డుకి లాగకండి. మీకు, మీ కుటుంబసభ్యులకు సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలి. మా సమస్యలను మీకు చెప్పుకున్నట్లు మీడియాలో ప్రచారం చేయడం సరికాదు. మనోజ్ చెప్పింది పచ్చి అబద్ధం. అత్యంత దారుణం” అంటూ ఏ.రంగంపేట, సాయినాథ్ ప్రైవెట్ హాస్టల్స్ యాజమాన్యం లేఖలో పేర్కొంది. తిరుపతిలోని 39 మంది హాస్టల్స్ ప్రతినిధులు సంతకాలు చేసి లేఖ రాశారు. కాగా.. తిరుపతిలోని మోహన్ బాబు విద్యాసంస్థల్లో విద్యార్థులు సమస్యల్లో ఉన్నారని మంచు మనోజ్ ఎక్కడ మీడియాతో మాట్లాడినా పదేపదే చెబుతున్నారు. తిరుపతి చుట్టుపక్కల ఉన్న హాస్టల్ యజమానులు.. విద్యార్థులను దోచుకుం టున్నారని, పెద్ద మొత్తంలో చార్జీలను వసూలు చేస్తున్నారని, సరైన భోజనం పెట్టడం లేదని మనోజ్ చెప్పుకొచ్చారు. విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా హాస్టల్స్ సిబ్బందితో యాజమాన్యం కుమ్మక్కై.. హాస్టల్స్ పరిస్థితిపై విద్యార్థులు చెప్పినా.. వారికే చెడు చేసే విధంగా వ్యవహరిస్తున్నారని... హాస్టల్స్ దోపిడీని ప్రశ్నించాలని మనోజ్ చెబుతూ వస్తున్నారు. అయితే మనోజ్ చెబుతున్నవన్నీ అబద్దాలే అని లేఖలో హాస్టల్స్ యాజమాన్యం పేర్కొంది. అయితే ఈ విషయంలో ప్రభుత్వం కూడా జోక్యం చేసుకోవాల్సి పరిస్థితులు కనిపిస్తున్నాయి. విద్యార్థుల సమస్యలు, హాస్టల్‌లో సౌకర్యాలు, భోజన సదుపాయాలు, ఫీజుల వివరాలపై ప్రభుత్వం విచారణ జరపాల్సిన అవసరం ఈ లేఖ ద్వారా స్పష్టంగా తెలుస్తోంది.

## ప్రధానపాధ్యాయునిపై దాడి హేమనీయ చర్య..!!

- నెల గడిచిన చర్య తీసుకోకపోవడంపై అంతర్యమేమిటి..?
- దుండగులను చట్టప్రకారం వెంటనే శిక్షించాలి..
- టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన..

తొలిఅక్షరం/నెల్లికుదురు,జనవరి 21: గత నెల రోజుల క్రితం ప్రధానోపాధ్యాయునిపై దాడి చేయడం హేమనీయ చర్యని టిపిటిఎఫ్ మండల శాఖ తీవ్రంగా ఖండించింది.0 సోమవారం నెల్లికుదురు మండలం యుపిఎస్ నరసింహుల గూడెం పాఠశాల ఉపాధ్యాయులురంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కంబలి రాములు పై జరిగిన మతోన్మాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు.దాడికి పాల్పడిన దుండగులను చట్టప్రకారం వెంటనే శిక్షించాలని ఈ సంధర్భాన్ని పుర స్కరించుకొని టి పి టి ఎఫ్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సంగ శ్రీనివాస్ మాట్లాడుతూ ,2024 డిసెంబర్ 21 న పాఠశాలలో ఓ అబ్బాయిని లెక్కలు అడిగితే సరైన సమాధానం చెప్పనందుకు పక్కకు నిలబెట్టినందుకు అయ్యప్పమాల వేసుకున్న స్టూడెంట్ ను కాలితో తన్నాడనే తప్పుడు వార్తను సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టి వైరల్ చేసి ఒక ప్లాన్ ప్రకారం కొంతమంది స్వాములను వెంటేసుకుని పాఠశాలకు వచ్చి నానా హంగామా సృష్టించి ఆ ప్రధానోపాధ్యాయున్ని బెదిరించి బేషరతుగా మాలవేసుకున్న స్టూడెంట్ తో పాటు ఇతర స్వాములు అనబడే వాళ్ల కాళ్లు మొక్కాలని లేకుంటే సమస్య వేరేలా అవుతుందని అందరి స్వాముల కాళ్ళు మొక్కించడాన్ని అమానవీయచర్యగా దీన్ని తీవ్రంగా ఖండిస్తు న్నామని,పాఠశాలలో ఏమి జరిగిందో ఉపాధ్యాయు లను,ఆ విద్యార్థి తల్లిదండ్రులను తెలుసుకోకుండా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని ఒక దళిత ప్రధానోపాధ్యాయున్ని వేధించి భయపెట్టడం అనేది చట్టవ్యతిరేక చర్యగా భావిస్తున్నామన్నారు.ఇలాంటి చర్యల వల్ల పాఠశాలల్లో ఎక్కడ కూడా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసే అవకాశాలు లేకుండా పోతాయ ని ఆవేదన వ్యక్తం చేశారు.ఇట్టి సంఘటనకు బాధ్యులైన వారిపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారించి కఠిన చర్యలు తీసుకొని ఉపాధ్యాయుల ఆత్మస్థైర్యం దెబ్బతినకుండా ప్రశాంత వాతావరణంలో విద్యాబోధన చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. నెల రోజులైన సంఘటన సంఘటన జరిగిన చర్య తీసుకోక పోవడంలో అంతర్యం ఏమిటని ఈ సందర్భంగా ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు పద్మావతి , శ్రీనివాస్, సుకన్య , హరనాథ్ , సయ్యద్,మమత, వీరేందర్ గారలు పాల్గొన్నారు.



# తెలంగాణ ఆదివాసి టీచర్ ఫెడరేషన్ క్యాలెండర్‌ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క





**తొలి అక్షరం/గంగారం, డిసెంబర్20:** మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన దనసరి అనసూయ (సీతక్క) రాష్ట్ర పంచాయతీ రాజ్ స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి కార్యక్రమములో పాల్గొన్నవారు ఏటిఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మోకాళ్ళ,శ్రీనివాసరావు, కబ్బాకుల రవి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కురసం అంజయ్య, రాష్ట్ర కోశాధికారి ఉండం,నాగేందర్ రావు , రాష్ట్ర కార్యదర్శులు కుంజ, క్రిష్ణ, మోకాళ్ళ, రామచంద్రు, వాసం నాగేశ్వరరావు, సిద్దబోయిన బీక్షమయ్య జిల్లా అధ్యక్షులు, కల్తీ భాస్కర్ రావు జిల్లా ప్రధాన కార్యదర్శి,మహబూబాబాద్ జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,శ్రీ పాయం ఆనందరావు జిల్లా అధ్యక్షులు, చాపల రమేష్ బాబు భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి , వూకే కృష్ణ, అరెం రవి కుమార్, శ్రీమతి ఆరెం రమణ, పూనెం కమలాకర్, కొమరం శాంతరావు, పెండేకట్ల నాగేశ్వరావు , చుంచ రవీందర్, జబ్బా వీరాస్వామి, డా "పూలసం సాంబయ్య, తురస భూమయ్య, తురస వెంకటేశ్వర్లు, పూనెం కృష్ణ, కోడెం కృష్ణ, శ్రీమతి కోడేం స్వరూప, కుంజ శిరీష, పెనక శిరోమణి, యెట్టి అనురాధ, జార ప్రమీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వేణుగోపాలస్వామి కళ్యాణం

● కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే





**తొలి అక్షరం/ఫరూఖ్ నగర్, జనవరి20:** రంగారెడ్డి జిల్లా,ఫరూఖ్ నగర్ మండలం దేవుని పల్లి గ్రామంలో రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణు గోపాల స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలను గ్రామస్తులు మరియు ఆలయ కమిటీ సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే అత్యంత భక్తిశ్రద్ధలతో కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కలియుగ వైకుంఠధాముని ప్రతిరూపమైన వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, ఆ భగవంతుని దయవలన నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం తమ పూర్వజన్మ సుకృతమని, ప్రజలందరూ ఆ దేవుని కరుణాకటాక్షాల వలన చల్లగా ఉండాలని, ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో ప్రజలందరూ తులతూగాలని కళ్యాణోత్సవంలో ఆకాంక్షించారు. దేవాలయ కమిటీ, అర్చక పురోహితులు, దేవునిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ గిరగాని శ్రీనివాస్ గౌడ్‌చే మొక్క నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 20:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నెక్కొండ పట్టణ కేంద్రంలోని పంచ ముఖాఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్టు గిరగని శ్రీనివాస్ కి వరంగల్ జిల్లా జర్నలిస్టు జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన శుభ సందర్భంగా వారి చేతుల మీదుగా రావి మొక్క నాటడం జరిగింది. ఈ సందర్భంగా మన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ మానవాళి పశుపక్షజాతులకు చెట్లే జీవనాధారం, కనుక ఈ మొక్క నాటడం జరిగింది. చెట్టు పెరిగేంత వరకు నీళ్లు పోసి పెంచడం బాధ్యత నాదేనన్నారు. జిల్లా జర్నలిస్ట్ జెయింట్ సెక్రటరీగా ఎన్నికైనందుకు వారికి వన ప్రేమికుడు సమ్మయ్య శుభాభినందనాలు తెలిపారు. అదేవిధంగా నెక్కొండ మండల తొలిఅక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్ గిరగాని శ్రీనివాస్ గౌడ్ కి శుభాభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు కుడికాల సుధాకర్,డెక్క సాయికుమార్, మోదుగుల రాము, పబ్బతి సుధాకర్ ,ఎలికట్టే శ్రీనివాస్, మునిగే ప్రభాకర్ లు పాల్గొన్నారు.

# టీచర్లపై అరాచక శక్తుల దాడులు అరికట్టాలి

● ఉపాధ్యాయ సంఘాల డిమాండ్




**తొలి అక్షరం/పాపన్నపేట, జనవరి 20:** ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై అరాచక శక్తుల దాడులను అరికట్టాలని ఉపాధ్యాయ సంఘాల పిలుపుమేరకు పాపన్నపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సోమవారంనల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు.రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం తుక్కుగూడజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరారు.పాఠశాలలో ఓఅరాచక శక్తుల జోక్యం పట్ల కఠినంగా వ్యవహరించి ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని, బాధ్యులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, పి ఆర్ టి నాయకులు ప్రవీణ్, నింగప్ప, తో పాటు ఉపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి, రియాజ్, మంగ నర్సింలు, మోహన్ రావు, చంద్రమోహన్, రమేష్ , రవికాంత్ ,శ్రీహరి, శ్రవణ్ కుమార్, విశ్వనాథ్, పద్మ, మునావత్ రజిత, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# కుమారుడి జ్ఞాపకార్థం తల్లిదండ్రుల దాతృత్వం

● ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు లక్ష 15 వేల కళావేదిక నిర్మాణం




**తొలి అక్షరం/చెన్నారావుపేట జనవరి 20:** చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తమ కుమారుడి జ్ఞాపకార్థం తల్లిదండ్రులు ఒక లక్ష పదిహేను వేల విలువైన కళావేదికను నిర్మించారు. ఇంజనీరింగ్ చదువుతూ సంవత్సరం క్రితం రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన కసరబోయిన నాగరాజు జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు కసర బోయిన కట్టయ్య రమాదేవి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కళా వేదిక నిర్మాణం కొరకు కలాం ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు భాషు మియా, పరికి మధుకర్ ఇతర సభ్యుల కోరిక మేరకు తమ కుమారుడి జ్ఞాపకాలు చిరకాలం నిలిచిపోవాలని, విద్యార్థులకు ఉపయోగపడాలనే సదుద్దేశంతో కట్టయ్య రమ దంపతులు కుమారుని కోల్పోయిన బాధలో కూడా మనో నిబ్బరంగావేదిక నిర్మించి ఇవ్వడం చిరస్మరణీయమని హెచ్‌ఎం తేజావత్ జయ ప్రశంసించారు.యువత రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా వాహనాలు నడపాలని, వందలాది మంది విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సేవా భావంతో తల్లిదండ్రులు వేదిక నిర్మించడం అందరికీ ఆదర్శప్రాయమని ఉప్పరపల్లి గ్రామ కార్యదర్శి కృష్ణంరాజు తెలిపారు.కళా వేదిక ప్రారంభ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చింతకింది సుజాత, గ్రామ కార్యదర్శి కృష్ణంరాజు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి, కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు బాషు మియా, పరికి మధుకర్, ఉపాధ్యక్షులు పోగుల అశోక్, బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు పులి దేవేందర్, కసరబోయిన నాగరాజు కుటుంబ సభ్యులు అఖిల, లచ్చమ్మ,రమ, బంధుమిత్రులు, గ్రామస్తులు, యువజన సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కిషన్ నగర్ వేద పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

● వేద పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు ● వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ వి విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి20:** సోమవారం నా ప్రాథమిక ఆరోగ్య కేంద్రము చించోడు సబ్ సెంటర్ కిషన్ నగర్ ఏరియా లోని శ్రీ కాశీ జగద్గురువు పంచాచార్య వీర శైవ ఆగమ పాఠశాలలో వేద పండితము నేర్చుకుంటున్న విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి, హ్యాండ్ వాష్ గురించి మరియు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరము నిర్వహించడం జరిగింది. ఈ పాఠశాలలో చదువుతున్న 105 మంది విద్యార్థులలో, 95 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి, వారిలో జలుబు, దగ్గు మరియు జ్వరం ఉన్న వారికి కావలసిన మందులను ఇవ్వడం జరిగింది. ఇందులో 33 మంది విద్యార్థులకు ల్యాబ్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని డాక్టర్ వి విజయలక్ష్మి తెలియజేశారు. తదుపరి జె. శ్రీనివాసులు హెల్త్ ఎడ్యుకేటర్ మాట్లాడుతూ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి, హ్యాండ్ వాష్ గురించి మరియు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఎల్.హెచ్.పి వైద్య అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టరు ముస్తాక్ హమ్మద్, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్ శ్రీ రమ, ల్యాబ్ టెక్నీషియన్ అశోక్ , ఏఎన్ఎం సుగుణ మరియు ఆశలు పాల్గొన్నారు.

# దేవునిపల్లిలో శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం

● కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్



**తొలి అక్షరం/ఫరూక్ నగర్, జనవరి20:** రంగారెడ్డి జిల్లా,ఫరూక్ నగర్ మండలం దేవునిపల్లి గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాలయ ఆవరణలో శ్రీ వేణుగో పాల స్వామి కళ్యాణ మహోత్సవం జరిగింది. వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం తిలకించడానికి విచ్చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ లను ఆలయ అభివృద్ధి కమిటీ, గ్రామస్తులు సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ప్రత్యేక పూజలు పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ లను అర్చక పురోహితులు ఆశీర్వదించారు. లోక కళ్యాణం కోసం జరిగే ఇలాంటి కళ్యాణ మహోత్సవాలలో అందరూ పూర్తి భక్తి శ్రద్ధలతో పాల్గొనాలని, భగవంతునిపై విశ్వాసంతో భక్తి మార్గంలో నడవాలని, కళ్యాణ మహోత్సవాన్ని కనులారా వీక్షించి సంతోషం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మండల ఉప అధ్యక్షులువీరేశం గుప్తా, బిఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి, చందు నాయక్, దినేష్ సాగర్ యాదయ్య, రవి గౌడ్, నగరం శ్రీను, యాదయ్య, రవీందర్ గౌడ్, బాలకృష్ణ, బాలరాజు,భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.





# కొత్త రేషన్ కార్డుల సర్వే చివరి దశలో ఉంది

**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 20:**వరంగల్ జిల్లా నెక్కొండ పరిధిలోని వివిధ గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా ప్రజలకు చేయూతనియడం కోసం అర్హులను గుర్తించుటకై సర్వే నిర్వహిస్తుందని ఈ సర్వే చివరి దశకు వచ్చిందని సర్వే అధికారి దయాకర్ మండలంలోని పనికర లొ అన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అర్హత గల వారు, రేషన్ కార్డుల కోసం, ఇందిరమ్మ ఇండ్ల కోసం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ రైతు భరోసాలకు, దరఖాస్తు చేసుకోవాలని గతంలో దరఖాస్తు చేసుకొనీ ఉన్నవారు, జాబితాలో పేరు రాని వారు , మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 25న, పనికర గ్రామంలో గ్రామ సభ నిర్వహిస్తామని అయన తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ టీం సభ్యుడు నరసింహ, గ్రామస్తులు, కొత్త ప్రతాపరెడ్డి, వరంగంటి అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ బిరు ఎల్లయ్య, దేసు కుమారస్వామి, చెరుకు మల్లయ్య, ఎర్రబోతుల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ర్యాంకుల కోసం కృషిచేసిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**తొలి అక్షరం/పాపన్నపేట జనవరి 20:** పాపన్నపేట ఉమ్మడి జిల్లా స్థాయిలో అబాకస్ పరీక్షలో ఉత్తమ ప్రతిభను కనబరిచి శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు మూడు కేటగిరీలలో జిల్లాలో ఉత్తమ అవార్డు సాధించారు.ఈ సాధన కోసం విద్యార్థుల చక్కటి నైపుణ్యం నేర్పించిన ఉపాధ్యాయ బృందానికి శ్రీవిద్య పాఠశాల యజమాన్యం ఘనంగా సన్మానించారు. సోమవారం నాడు మండల కేంద్రమైన పాపన్నపేటలో శ్రీవిద్య పాఠశాలలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందించి మెమొంటూ ను అందజేశారు. అలాగే వారి సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయురాలు స్రవంతి,ఇందిరా, అనురాధ, దుర్గ,శ్వేత,ప్రియాంకలను శాలువతో ఘనంగా సన్మానించారు. వారినీ విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా, కరస్పాండెంట్ నిట్టలాక్షప్ప, సుమన్, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచి రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

- విద్యార్థులకు మంత్రి పొన్నం సూచన

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 20:** రోడ్డు ప్రమాదాల నివారణ విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని విద్యార్థులకు కు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ నాచారంలోని డీపీఎస్ స్కూల్లో సోమవారం చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ప్రారంభించారు. విద్యార్థులు రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్ నిబంధనలను తెలుసుకునేలాగా ట్రాఫిక్ అవేర్నెస్ చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి హాజరై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగించారు. విద్యార్థి దశలోనే ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. గతంలో రోడ్డు భద్రత అవగాహనపై వారోత్సవాలు ఉండేవని, ఇప్పుడు వాటి స్థానంలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు తీసుకొచ్చామన్నారు. రవాణా శాఖలో కొత్తగా స్క్రాప్ పాలసీ, ఈవీ పాలసీ తీసుకొచ్చామని పేర్కొన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ పాటించి.. మీ తల్లిదండ్రులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో పొల్యూషన్ కంట్రోల్ చేయడానికి స్క్రాప్ పాలసీ తెచ్చామని చెప్పారు. రోడ్ సేఫ్టీపై విద్యార్థి దశలోనే ట్రాఫిక్ అవగాహన కల్పించేందుకు పాఠ్య పుస్తకంలో ట్రాఫిక్ అవేర్నెస్?పై ఒక పాఠంగా చేర్చేందుకు ప్రణాళికలు చేస్తున్నామని పేర్కొన్నారు. స్కూల్?లో ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ఏర్పాటుకు సహకరించిన డీపీస్ స్కూల్ యాజమాన్యానికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

# రిషభ్ పంత్‌పై సంజీవ్ గోయెంకా ప్రశంసల జల్లు



టీమిండియా వికెట్ కీపర్, లక్నో సూపర్ జెయింట్స్ నయా కెప్టెన్ రిషభ్ పంత్‌పై ఆ జట్టు ఓనర్ సంజీవ్ గోయెంకా ప్రశంసల జల్లు కురిపించాడు. ఐపీఎల్ చరిత్రలోనే రిషభ్ పంత్ అత్యుత్తమ కెప్టెన్‌గా నిలుస్తాడని ఆకాంక్షించాడు. అప్‌కమింగ్ ఐపీఎల్ 2025 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్‌గా రిషభ్ పంత్ వ్యవహరిస్తాడని సంజీవ్ గోయెంకా అధికారికంగా ప్రకటించాడు. కోల్‌కతా వేదికగా జరిగిన ఓ కార్యక్రమంలో సంజీవ్ గోయెంకా ఈ విషయాన్ని వెల్లడించాడు. ఈ కార్యక్రమంలో పంత్ కూడా పాల్గొన్నాడు. గత సీజన్ వరకు ఢిల్లీ క్యాపిటల్స్ సారథిగా వ్యవహరించిన రిషభ్ పంత్.. మెగా వేలానికి ముందు ఆ జట్టును వీడాడు. గతేడాది నవంబర్‌లో జరిగిన మెగా వేలంలో రిషభ్ పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్ రూ. 27 కోట్ల ఆల్ టైమ్ రికార్డ్ ధరకు కొనుగోలు చేసింది. ఢిల్లీ క్యాపిటల్స్ ఆర్‌టీఎమ్ కార్డ్ ఉపయోగించడంతో లక్నో భారీ ధరకు బిడ్ వేసి దక్కించుకుంది. అందరూ ఊహించినట్లుగానే అతనికే సారథ్య బాధ్యతలు అప్పగించింది. దాంతో లక్నో సూపర్ జెయింట్స్ సారథిగా ఎంపికైన నాలుగో ఆటగాడిగా రిషభ్ పంత్ నిలిచాడు. అతని కన్నా ముందు కేఎల్ రాహుల్, కృనాల్ పాండ్యా, నికోలస్ పూరన్ ఆ జట్టును నడిపించారు. గత సీజన్ వరకు రాహుల్ లక్నోను నడిపించాడు. అతని గైర్హాజరీలో కృనాల్ పాండ్యా, నికోలస్ పూరన్‌లు సారథ్య బాధ్యతలు చేపట్టారు.అయితే గత సీజన్ సందర్భంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో ఎదురైన ఘోర పరాజయంతో తీవ్ర అసహనానికి గురైన సంజీవ్ గోయెంకా.. మైదానంలోనే అందరు చూస్తుండగానే రాహుల్‌పై గట్టిగా అరిచాడు. సర్వత్రా విమర్శలు చెలరేగాయి. ఆ తర్వాత గోయెంకా దిద్దుబాటు చర్యలు చేపట్టినా.. ఆ జట్టులో కొనసాగేందుకు కేఎల్ రాహుల్ ఆసక్తి చూపలేదు. దాంతో ఆ జట్టు భారీ ధరను వెచ్చించి రిషభ్ పంత్‌ను కొనుగోలు చేసింది. ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు మూడు సీజన్లలో పంత్ సారథిగా వ్యవహరించాడు. ఐపీఎల్ 2021లో ఢిల్లీ టేబుల్ టాపర్‌గా నిలిచింది. కానీ ఫైనల్ చేరలేకపోయింది. ఐపీఎల్ 2022, ఐపీఎల్ 2024 సీజన్‌లో మాత్రం దారుణంగా విఫలమైంది. రోడ్డు ప్రమాదంతో పంత్ ఐపీఎల్ 2023 సీజన్ ఆడలేదు. 2016లో ఐపీఎల్ అరంగేట్రం చేసిన పంత్... అప్పటి నుంచి ఢిల్లీ క్యాపిటల్స్‌కే ఆడాడు. 110 మ్యాచులు ఆడి 35.31 సగటుతో 3,284 రన్స్ సాధించాడు. అందులో ఓ శతకం, 18 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# సరైన కమ్యూనికేషన్ లేకనే కేకేఆర్ వీడాల్సి వచ్చింది

**• టీమిండియా వెటరన్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్**

సరైన కమ్యూనికేషన్ లేకనే కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) వీడాల్సి వచ్చిందని ఆ జట్టు మాజీ కెప్టెన్, టీమిండియా వెటరన్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ తెలిపాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో శ్రేయస్ అయ్యర్ రూ. 26.75 కోట్ల రికార్డ్ ధర పలికిన విషయం తెలిసిందే. రిషభ్ పంత్(రూ. 27 కోట్లు) తర్వాత అత్యధిక మొత్తం దక్కించుకున్న ఆటగాడిగా శ్రేయస్ అయ్యర్ నిలిచాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో పోటీ పడి మరీ పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్ల భారీ ధరకు శ్రేయస్ అయ్యర్‌ను కొనుగోలు చేసింది. తమ జట్టు సారథిగా నియమించింది. అయితే ఐపీఎల్ 2024 సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోనే కేకేఆర్ విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. కానీ రిటెన్షన్ ప్రక్రియలో కేకేఆర్ అయ్యర్‌ను పక్కనపెట్టింది. దాంతో ఆ జట్టును వీడిన శ్రేయస్ అయ్యర్ వేలంలో భారీ ధరను సొంతం చేసుకున్నాడు. సాధారణంగా టైటిల్ అందించిన సారథిని ఎవరూ వదులుకోరు. కానీ కేకేఆర్ వదిలేయడంపై తాజాగా శ్రేయస్ అయ్యర్ స్పందించాడు. 'కేకేఆర్ తరఫున ఐపీఎల్ టైటిల్ గెలవడం సంతోషంగా అనిపించింది. కేకేఆర్‌కు విపరీతమైన ఫ్యాన్స్ మద్దతు ఉంటుంది. ప్రతీ మ్యాచ్‌కు స్టేడియం మొత్తం ప్రేక్షకులతో నిండిపోయేది. ఆ జట్టులో గడిపిన ప్రతీ క్షణాన్ని ఆస్వాదించాను. ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిచిన తర్వాత కేకేఆర్ మేనేజ్‌మెంట్‌తో చాలా సార్లు మాట్లాడాను. కానీ, ఎప్పుడూ రిటెన్షన్ గురించి చర్చించలేదు. చివరి వరకు కేకేఆర్ సరైన సమాచారం ఇవ్వలేదు. దాంతో కాస్త గందరగోళానికి గురయ్యాను. సరైన కమ్యూనికేషన్ లేకపోవడంతోనే జట్టును వీడాల్సి వచ్చింది. అయితే పరస్పర అంగీకరంతోనే ఇది జరిగిందని బలంగా నమ్ముతాను. రిటెన్షన్‌కు వారం ముందే జట్టు ప్రణాళికలు తెలిసాయి. దాంతో నేను నా నిర్ణయం తీసుకున్నా. ఆ తర్వాత ఏం జరిగినా ఫర్వాలేదని ముందుకు సాగాను. మెగా వేలం జరుగుతున్నప్పుడు నేను హైదరాబాద్‌లోనే ఉన్నాను. దేశవాళీ మ్యాచ్ కోసం అక్కడికి వెళ్లాను. మంచి ధర పలుకుతానని అనుకున్నా. కానీ ఇంత భారీ మొత్తంలో వస్తుందని అస్సలు ఊహించలేదు. వేలంలో రెండు జట్లు నా కోసం తీవ్రంగా పోటీపడ్డాయి. అది నాకెంతో థ్రిల్లింగ్‌గా అనిపించింది. కాసేపటికి రూమ్ డోర్ మూసేసి.. బాత్రూమ్‌కు వెళ్లిపోయా. బయట ఏం మాట్లాడుకుంటున్నారనేది వినకూడదనే అలా చేశాను.'అని అయ్యర్ చెప్పుకొచ్చాడు.



# రంజీ ట్రోఫీ ఆడేందుకు ఇద్దరు స్టార్ ఆటగాళ్లు రెడీ

**• రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ సంసిద్ధం**



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ ఓపెనర్ యశస్వి జైస్వాల్.. ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ ఆడేందుకు సిద్ధమయ్యారు. ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్ ఫిబ్రవరి 6 నుంచి ప్రారంభం కానుంది. టీ20 ఫార్మాట్‌కు రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించగా.. ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌కు యశస్వి జైస్వాల్‌ను ఎంపిక చేయలేదు. దాంతో ఈ ఇద్దరు స్టార్ ఆటగాళు రంజీ ట్రోఫీ ఆడేందుకు రెడీ అయ్యారు. అందుబాటులో ఉన్న టీమిండియా ఆటగాళ్లు కచ్చితంగా దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ నిబంధన పెట్టడంతో ఈ స్టార్ ఆటగాళ్లు ముంబై తరఫున బరిలోకి దిగుతున్నారు. జనవరి 23(గురువారం) నుంచి జమ్ము కశ్మీర్‌తో జరిగే మ్యాచ్‌కు ఈ ఇద్దరు స్టార్ ఆటగాళ్లు అజింక్యా రహానే సారథ్యంలో ఆడనున్నారు. ఈ మ్యాచ్‌లో బరిలోకి దిగే ముంబై జట్టును ముంబై క్రికెట్ అసోసియేషన్ సోమవారం ప్రకటించింది. రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ రాకతో యువ ఓపెనర్ పృథ్వీ షా జట్టులో అవకాశాన్ని అందుకోలేకపోయాడు. ఫిట్‌నెస్ సమస్యలతో పాటు పేలవ ఫామ్‌తో బాధపడుతున్న అతన్ని సెలెక్టర్లు పట్టించుకోలేదు. 10 ఏళ్ల క్రితం 2015లో రోహిత్ శర్మ చివరిసారిగా రంజీ ట్రోఫీ ఆడాడు. ఇటీవల ముగిసిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో రోహిత్ శర్మ దారుణంగా విఫలమయ్యాడు. మూడు మ్యాచ్‌లు ఐదు ఇన్నింగ్స్‌ల్లో 31 పరుగులు మాత్రమే చేశాడు. దాంతో అతనిపై సర్వత్రా విమర్శలు వచ్చాయి. ఈ పేలవ ప్రదర్శన టీమిండియా ఆటగాళ్లంతా దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ రూల్ తీసుకొచ్చింది. అయితే కిక్కిరిసిన షెడ్యూల్ కారణంగానే తాము దేశవాళీ క్రికెట్ ఆడలేకపోయామని రోహిత్ శర్మ స్పష్టం చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో బరిలోకి దిగే భారత జట్టును ప్రకటించిన రోహిత్ శర్మను రంజీ ట్రోఫీ గురించి ప్రశ్నించగా.. తనదైన శైలిలో బదులిచ్చాడు. తాము మనుషులమేనని, రిఫ్రెష్ అయ్యి.. ప్రశాంతంగా ఆటపై ఫోకస్ పెట్టేందుకు బ్రేక్ కావాలన్నాడు. 2019 నుంచి తాను రెగ్యులర్‌గా టెస్ట్ క్రికెట్ ఆడుతున్నానని చెప్పిన రోహిత్.. అప్పటి నుంచి తీరిక లేని షెడ్యూల్‌తో గడిపామని చెప్పాడు. ప్రస్తుతం టైమ్ ఉంటే దేశవాళీ క్రికెట్ ఆడాలని తప్పనిసరి చేశారన్నాడు. ముంబై జట్టు: అజింక్యా రహానే(కెప్టెన్), రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, ఆయుష్ మాత్రే, శ్రేయస్ అయ్యర్, సిద్దేష్ లాడ్, శివమ్ దూబే, హార్దిక్ తమోర్(కీపర్), ఆకాశ్ ఆనంద్(కీపర్), తనుష్ కోటియన్, షామ్స్ ములాని, హిమాన్షు సింగ్, శార్దూల్ ఠాకూర్, మోహిత్ అవస్థి, సిల్వెసర్ డిసౌజా, రోస్టన్ డియస్, కర్ష్ కోటరీ

# బుమ్రా తెరవెనుక వచ్చి ఆడాలనుకుంటున్నారు

**• బ్రిటిష్ రాక్ బ్యాండ్ ప్రధాన గాయకుడు క్రిస్ మార్టిన్**

**• జస్ప్రీత్ బుమ్రాపై ఆసక్తికర వ్యాఖ్యలు**

ముంబైలో కోల్డ్‌ప్లే మ్యూజిక్ బ్యాండ్ నిర్వహించిన కన్సర్ట్ భారత క్రికెట్ అభిమానులకు ప్రత్యేకంగా నిలిచింది. బ్రిటిష్ రాక్ బ్యాండ్ ప్రధాన గాయకుడు క్రిస్ మార్టిన్, ప్రదర్శన సమయంలో భారత ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా గురించి ప్రస్తావిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "స్కై ఫుల్ ఆఫ్ స్టార్స్" పాట సమయంలో క్రిస్ మార్టిన్ అకస్మాత్తుగా జస్ప్రీత్ బుమ్రా పేరును ప్రస్తావిస్తూ, "మేము ప్రదర్శనను ముగించాలి, ఎందుకంటే బుమ్రా తెరవెనుక వచ్చి ఆడాలనుకుంటున్నారు," అని జోక్ చేశారు. అతను మరింతగా మాట్లాడుతూ, "అతను ఇప్పుడు నాకు బుమ్రా బౌలింగ్ చేయాలి," అని చమత్కరించి ప్రేక్షకులను మురిపించాడు. ఈ వ్యాఖ్యలతో ప్రేక్షకులు ఉత్సాహంగా చప్పట్లు కొట్టారు. ఇదే కాకుండా క్రిస్ మార్టిన్ తన హిందీ వ్యాఖ్యలతో ఆకట్టుకున్నాడు, "శుక్రియా" అంటూ ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలియజేశాడు. ఒక ప్లకార్డు నుండి "జై శ్రీ రామ్" అని చదవడం ద్వారా మార్టిన్ అభిమానులను మరింత ఉత్సాహపరిచాడు. కోల్డ్‌ప్లే భారత పర్యటన జనవరి 18న ముంబైలో ప్రారంభమైంది. ముంబైలో మూడు రోజులు ప్రదర్శనలు ఇచ్చిన తర్వాత, బ్యాండ్ జనవరి 25, 26 తేదీల్లో అహ్మదాబాద్ నరేంద్ర మోడీ స్టేడియంలో ప్రదర్శనలు ఇవ్వనుంది. జనవరి 26న డిస్నీ హాట్‌స్టార్ ద్వారా ఈ కన్సర్ట్ ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది. కోల్డ్‌ప్లే ప్రదర్శనల్లో జస్ప్రీత్ బుమ్రా పేరు ప్రస్తావన పలు ఆసక్తికర వ్యాఖ్యలకు దారితీసింది. క్రిస్ మార్టిన్ మాట్లాడుతూ, "బుమ్రా ప్రపంచంలో నంబర్ 1 బౌలర్. అతని కోసం ప్రేమతో, ప్రపంచానికి అతని గొప్పతనాన్ని చూపాలని మేము అనుకుంటున్నాము," అని పేర్కొన్నారు. ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో బుమ్రా తీసిన వికెట్ల క్లిప్‌ను స్క్రీన్‌పై ప్రదర్శించి, అతనిపై ఉన్న అభిమానాన్ని వ్యక్తపరిచారు. జస్ప్రీత్ బుమ్రా భారత క్రికెట్ జట్టు ప్రముఖ ఫాస్ట్ బౌలర్‌గా గుర్తింపు పొందాడు. అతని ప్రత్యేకమైన బౌలింగ్ శైలి, వేగం, యార్కర్‌లు, ఒత్తిడిలో చక్కటి ప్రదర్శనల ద్వారా ప్రపంచ క్రికెట్‌లో ప్రాధాన్యత పొందాడు. జస్ప్రీత్ బుమ్రా తన కెరీర్‌లోనే కాకుండా ప్రపంచ క్రికెట్‌లో కూడా నెంబర్ 1 ఫాస్ట్ బౌలర్‌గా పేరుపొందాడు. అతని పట్టుదల, శ్రమ, ప్రతిభ భారత జట్టును గెలుపుల బాటలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. జస్ప్రీత్ బుమ్రా, తన పేస్ అటాక్‌తో, ఇంకా ఎన్నో విజయాలను సాధించడానికి, భారత క్రికెట్‌ను ప్రపంచంలో మరింత పైస్థాయికి తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నాడు. ముంబై కోల్డ్‌ప్లే ఈవెంట్ భారత సంగీత, క్రికెట్ అభిమానులకు ఒక ప్రత్యేక అనుభూతి అందించింది. క్రిస్ మార్టిన్ చేసిన చమత్కార వ్యాఖ్యలు, వారి ఐకానిక్ పాటలు, కచేరీని మరింత ప్రత్యేకంగా మార్చాయి. కోల్డ్‌ప్లే మళ్లీ భారతదేశంలో ప్రదర్శన ఇస్తూ, అభిమానుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది.





# న్యూజిలాండ్‌పై నైజీరియా సంచలన విజయం


**• పటిష్ఠమైన న్యూజిలాండ్‌ను మట్టికరిపించిన పసికూన**

క్రికెట్?లో హిస్టరీలో సంచలన విజయం నమోదైంది. వరల్డ్? క్రికెట్?లో అత్యంత పటిష్ఠమైన న్యూజిలాండ్? జట్టును పసికూన నైజీరియా ఓడించింది. 2025 మహిళల అండర్–19 వరల్డ్?కప్?లో భాగంగా తాజాగా న్యూజిలాండ్?తో జరిగిన మ్యాచ్?లో నైజీరియా అమ్మాయిల జట్టు 2 పరుగుల స్వల్ప తేడాతో నెగ్గి చరిత్ర సృష్టించింది. దీంతో నైజీరియా అమ్మాయిల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. సంతోషంతో కేరింతలు కొడుతూ మైదానం అంతటా తిరిగి సంబరాలు చేసుకున్నారు. మలేసియా వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో సోమవారం న్యూజిలాండ్– నైజీరియా జట్లు తలపడ్డాయి. అయితే ఈ మ్యాచ్?కు వర్షం తీవ్ర అంతరాయం కలిగించింది. దీంతో 20 ఓవర్లు సాగాల్సిన ఆటను నిర్వాహకులు ఇరువైపులా 13 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన నైజీరియా మహిళల జట్టు 13 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 65 పరుగులు చేసింది. అనంతరం స్వల్ప లక్ష్య చేధనకు దిగిన న్యూజిలాండ్ 13ఓవర్లు ఆడి 63–6 స్కోర్?కే పరిమితమైంది. అయితే చివరి 6 బంతుల్లో కివీస్? విజయానికి 9 పరుగులు అవసరమయ్యాయి. ఆ సమయంలో లిలియన్ ఉదేహ్ బంతి అందుకుంది. ఆఖరి ఓవర్? అద్భుతంగా బౌలింగ్ చేసి తన జట్టుకు చరిత్రాత్మక విజయం అందించింది. కాగా, అండర్– 19 టీ20 వరల్డ్?కప్? హిస్టరీలో నైజీరియా జట్టుకు ఇదే తొలి విజయం కావడం విశేషం.




# మంచి బిజినెస్‌మన్ బిగ్‌బీ


**● రూ. 31 కోట్లకు కొని రూ. 83 కోట్లకు ఫ్లాట్ అమ్మిన్ అబితాబ్‌బచ్చన్**



బాలీవుడ్ స్టార్ యాక్టర్ అమితాబ్ బచ్చన్ ఓ వైపు సినిమాలు చేస్తూనే.. మరోవైపు బిజినెస్‌లో కూడా తనదైన స్ట్రాటజీతో ముందుకెళ్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుంటారని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా తన అపార్ట్‌మెంట్‌ను భారీ మొత్తానికి అమ్మి మంచి లాభాలు గడించి వార్తల్లో నిలిచాడు బిగ్ బీ. బిగ్ బీ గత జనవరిలో ముంబైలోని ఓషివారా ప్రాంతంలోని తన అపార్ట్‌మెంట్‌ను విక్రయించగా.. తన పెట్టుబడిలో భారీగా అప్రిషియేషన్ పొందారు. అమితాబ్ బచ్చన్ 2021లో ఈ డూప్లెక్స్ అపార్ట్‌మెంట్‌ను రూ.31 కోట్లకు కొనుగోలు చేసి.. ఇప్పుడు దాన్ని రూ.83 కోట్లకు విక్రయించాడు. ముంబైలోని రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ స్క్వేర్ యార్డ్స్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ పత్రాలతో సహా ఈ వివరాలను పొందుపరిచింది. ఒషివారా పశ్చిమ ముంబై సమీపంలోని లోఖండ్‌వాలా కాంప్లెక్స్ లొకేషన్‌లో ఈ అపార్ట్‌మెంట్ ఉంది. ది అట్లాంటిస్ ఏరియాలో క్రిస్టల్ గ్రూప్ అభివృద్ధి చేసిన ఈ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌లో 4,5,6 బీహెచ్‌కే అపార్ట్‌మెంట్స్ ఉన్నాయి. ఐజీఆర్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ ప్రకారం ఈ డూప్లెక్స్ అపార్ట్‌మెంట్‌ను 5,704 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించారు. ఇందులో 5,185.62 చదరపు అడుగులు కార్పెట్ ఏరియా, ఆరు కారు పార్కింగ్ స్థలాన్ని కలిగి ఉంది. ఈ అపార్ట్‌మెంట్ లావాదేవీలకు స్టాంప్ డ్యూటీ పేమెంట్ రూ.4.98 కోట్లుకాగా.. రిజిస్ట్రేషన్ ఛార్జీలు రూ.30 వేలుగా పేర్కొన్నారు. డాక్యుమెంట్స్ ప్రకారం బిగ్ బీ ఈ అపార్ట్‌మెంట్‌ను 2021 ఏప్రిల్‌లో రూ.31 కోట్లకు కొనుగోలు చేయగా.. ప్రస్తుతం రూ.83 కోట్లకు అమ్మారు. అంటే రూ.52 కోట్లు లాభం అన్నమాట. ఇది విలువపరంగా 168 శాతం గణనీయంగా పెరిగింది. బిగ్ బీ ఈ అపార్ట్‌మెంట్‌ను నటి కృతిసనన్‌కు నవంబర్ 2021లో అద్దెకు కూడా ఇచ్చాడని తెలిసిందే. మొత్తానికి తనదైన స్ట్రాటజీతో లాభాలు గడిస్తూ బిజినెస్ ప్లాన్స్‌లో చాలా మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నాడు బిగ్ బీ.

# శివుడి పాత్రలో అక్షయ్‌కుమార్





**● ఆకట్టుకుంటున్న కన్నప్ప లుక్**

ఫ్యామిలీ గొడవలతో సతమవుతున్న మంచు ఫ్యామిలీ.. మరోవైపు తమ కలల ప్రాజెక్ట్ కన్నప్పను పూర్తి చేసే పనిలో పడింది. మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ కం మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు పలువురు అగ్ర కథానాయకుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా ఈ సినిమా నుంచి బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఈ సినిమాలో అక్షయ్ కుమార్ పరమేశ్వరుడి పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రకటించింది. ముల్లోకాలు ఏలే పరమేశ్వరుడు భక్తికి మాత్రం దాసుడు అంటూ అక్షయ్ శివుడి రూపంలో ఉన్న అక్షయ్ ఫస్ట్ లుక్‌ని పంచుకుంది.

## ఖోఖో టీంకు శుభాకాంక్షలు తెలిపిన

# రాజమౌళి, మహేష్‌బాబు



తొలి ఖోఖో ప్రపంచకప్‌లో భారత్ సత్తా చాటిన విషయం తెలిసిందే. దేశరాజధాని ఢిల్లీ ఆతిథ్యమిచ్చిన ఈ వరల్డ్ కప్ మొదటి ఎడిషన్‌లో భారత పురుషుల, మహిళల జట్లు టైటిల్స్ గెలిచి సరికొత్త చరిత్ర సృష్టించాయి. అచ్చొచ్చిన స్వదేశీ క్రీడలో టోర్నీ ఆరంభం నుంచీ అసలు ఓటమన్నదే ఎరుగకుండా సత్తాచాటిన మన క్రీడాకారులు.. ఫైనల్‌లోనూ అదే ఆటతీరుతో తమకు ఎదురేలేదని నిరూపించారు. ఇరు విభాగాల్లోనూ నేపాల్ ప్రత్యర్థి కాగా రెండింట్లోనూ ఆ జట్టుకు పరాభవం తప్పలేదు. అయితే భారత్‌ను విశ్వవిజేతగా నిలిపినందుకు పురుషుల, మహిళల జట్లకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా టాలీవుడ్ సినీ ప్రముఖులు రాజమౌళితో పాటు మహేశ్ బాబు ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు. భారతదేశపు ప్రాచీన క్రీడలలో ఒకటైన ఖో ఖో ప్రపంచ కప్‌ను ఈ సంవత్సరం ప్రారంభంలో భారత ఇరు జట్లు గెలుచుకోవడం సంతోషంగా ఉంది. అద్భుతమైన ప్రదర్శనలతో తొలి టైటిల్స్ గెలిచి దేశం గర్వించేలా చేసినందుకు భారత మహిళల, పురుషుల జట్లకు అభినందనలు అంటూ రాజమౌళి రాసుకోచ్చాడు.



# ఎమర్జెన్సీని అడ్డుకున్న ఖలిస్తానీ రాడికల్స్ బృందం

కంగనా రనౌత్ నటించి, దర్శకత్వం వహించిన చిత్రం 'ఎమర్జెన్సీ. అనేక వివాదాల అనంతరం ఎట్టకేలకు జనవరి 17న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అయ్యింది. అయితే రిలీజ్ అనంతరం ఈ సినిమా అనేక అవాంతరాలను ఎదురుకుంటుంది. ఇప్పటికే బాంగ్లాదేశ్ లో ఈ సినిమాని బ్యాన్ చేయగా, ఇంగ్లాండ్ రాజధాని లండన్ లో గందరగోళం ఏర్పడింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. మాజీ భారత ప్రధాని ఇందిరా గాంధీ ప్రభుత్వంలో ఏర్పడిన చీకటి రోజులు ఎమర్జెన్సీ కాలాన్ని బేస్డ్ చేసుకొని ఈ సినిమా తెరకెక్కిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా స్పెషల్ ప్రాపగాండాతో తెరకెక్కించారని పలు చోట్ల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సిక్కుల్లో వ్యతిరేఖత ఎక్కువగా ఉంది. ఇదంతా పక్కనా పెడితే.. తాజాగా 'ఎమర్జెన్సీ' సినిమా ప్రదర్శన మధ్య, ఖలిస్తానీ రాడికల్స్ బృందం లండన్‌లోని సినిమా హాల్‌లోకి చొరబడి థియేటర్ లోపల గందరగోళం సృష్టిస్తూ సినిమా ప్రదర్శనను అడ్డుకుంది. నివేదిక ప్రకారం, ముసుగు ధరించిన రాడికల్స్ బృందం థియేటర్‌లో గందరగోళం కలిగించడం ద్వారా స్క్రీనింగ్‌కు అంతరాయం కలిగించింది. ఈ సంఘటనకు సంబంధించిన అనేక వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇందులో ఖలిస్తానీ అనుకూల తీవ్రవాదుల బృందం నినాదాలు చేస్తూ సినిమా ప్రదర్శనకు అంతరాయం కలిగించడం చూడవచ్చు. సాక్షుల వెల్లడించిన వివరాల ప్రకారం.. రాడికల్స్ సున్నితమైన రాజకీయ సంఘటనలను ప్రస్తావించే ఎమర్జెన్సీ చిత్రాన్ని ప్రదర్శించకుండా నిరోధించే ప్రయత్నం చేశారని తెలుస్తోంది. సినిమా స్క్రీనింగ్ సమయంలో రాడికల్స్ సినిమా హాల్‌లోకి ప్రవేశించి, ఒక గందరగోళం సృష్టించి, షోని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఎవరిని అరెస్ట్ చేసినట్లు తెలియలేదు. పోలీసులు విచారం చేపట్టినట్లు తెలిపారు.



# మీనాక్షికి ఫస్ట్ క్రష్ అతడే

సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో హిట్టు అందుకొని వరుస హిట్లతో ఇండస్ట్రీలో దూసుకుపోతున్న స్టార్ హీరోయిన్ మీనాక్షి చౌదరి. అయితే తను ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచినప్పటి నుండి ఎవరో ఒక హీరోతో డేటింగ్ లో ఉందని, ఇంకో హీరోతో పెళ్లి అని ఎదో ఒక పుకార్లు వినిపిస్తూనే ఉన్నాయి. ఇంతకీ మీనాక్షి లైఫ్ లో లవ్ ఉందా? ఆమెకు ఎవరంటే ఇష్టం? వీటిపై ఆమె ఏమన్నారు అంటే.. తనపై వస్తున్న రూమర్స్ ని ఖండిస్తూనే మీనాక్షి తన లవ్ లైఫ్ గురించి చెప్పేసింది. తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. " ప్రస్తుతం అయితే నా ఫోకస్ అంత సినిమాలపైనే ఉంది. స్కూల్ లేదా కాలేజీలో స్టూడెంట్స్ కు కచ్చితంగా టీచర్లపై క్రష్ ఉంటుంది. నాక్కూడా అలాంటిదే ఉంది. నేను 9వ తరగతి చదువుతున్నప్పుడు నా క్లాస్ లో ఓ టీచర్ అంటే చాలా ఇష్టం. టోటల్ క్లాస్ మొత్తం అతడ్ని ఇష్టపడేది. నాకైతే ఇంకా ఎక్కువ ఇష్టం. అదే నా ఫస్ట్ క్రష్ అండ్ లవ్." అంటూ తన ఫస్ట్ క్రష్ ని రివీల్ చేసింది. మాటలు కొనసాగిస్తూ.. " నాకు ఆ తర్వాత మళ్లీ ప్రేమలో పడేంత టైమ్ దొరకలేదు. మరీ ముఖ్యంగా మెడిసిన్ చదువు వల్ల ప్రేమకు పూర్తిగా దూరమయ్యాను. కాలేజీ లైఫ్ లో ఎలాంటి లవ్ లేదు. చదువుతోనే సరిపోయింది. పైగా మెడికల్ కాలేజీ కదా ఒత్తిడి చాలా ఎక్కువగా ఉండేది. ఎప్పుడూ చదువే. ఇండస్ట్రీకి వచ్చిన తర్వాత కూడా నేను ఎవరి ప్రేమలో పడలేదు. కెరీర్ పై మాత్రమే ఫోకస్ పెడుతూ వస్తున్నాను. ఇప్పుడిప్పుడే సెటిల్ అవుతున్నకాబట్టి ప్రేమ, పెళ్ళికి టైమ్ ఉంది. ప్రస్తుతానికి సినిమాలే నా లోకం" అంటూ ఫుల్ క్లారిటీ ఇచ్చేసింది.



# నా భార్యకు నా పాస్‌వర్డ్‌లు అన్నీ తెలుసు : వెంకటేష్

టాలీవుడ్‌లో సక్సెస్ రేట్ ఎక్కువగా ఉన్న సీనియర్ హీరోల్లో టాప్‌లో ఉంటాడు వెంకటేశ్. తనదైన మ్యానరిజంతో వినోదాన్ని పంచే వెంకీ ఇటీవలే సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ మూవీలో ఐశ్వర్యా రాజేశ్, మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించాడు. భార్య, మాజీ ప్రియురాలి మధ్య చిక్కుకున్న భర్త పాత్రలో నటించాడు వెంకటేశ్. ఇందులో వెంకీ చెప్పే డైలాగ్స్ చాలా మంది ఫ్యామిలీ ఆడియెన్స్‌కు బాగా కనెక్ట్ అవుతున్నాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెంకటేశ్‌ను ఆసక్తికర ప్రశ్న అడిగింది యాంకర్ సుమ. మీ భార్యకు మీ మొబైల్ పాస్‌వర్డ్‌లు, ఇతర పాస్‌వర్డ్‌లు తెలుసా..? అని వెంకీని అడిగింది సుమ. దీనికి వెంకీ ఏ మాత్రం తడబడకుండా నా భార్యకు నా మొబైల్‌తోపాటు అన్ని ఖాతాలో పాస్‌వర్డ్‌లు తెలుసు. ఈ విషయంలో నేను చాలా పారదర్శకంగా ఉంటా. ఆమెకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చేశానంటూ చెప్పుకొచ్చాడు. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం సంక్రాంతి బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. కేవలం 6 రోజుల్లోనే రూ.100 కోట్ల షేర్‌ను రాబట్టి వెంకీ కెరీర్‌లో నయా బెంచ్ మార్క్ క్రియేట్ చేసింది. అనిల్ రావిపూడి కెరీర్ మైల్ స్టోన్ సినిమాగా నిలవడమే కాకుండా.. కెరీర్‌లో సెకండ్ హయ్యెస్ట్ గ్రాసింగ్ ఫిల్మ్‌గా నిలిచింది. ఈ చిత్రంలో నరేశ్, పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే, కోలీవుడ్ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రలు పోషించారు. ఈ మూవీని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మించారు.

# షూటింగ్‌లో ప్రమాదం

**- అర్జున్‌కపూర్, రకుల్‌ప్రీతిసింగ్ భర్తకు గాయాలు**

బాలీవుడ్ నటుడు అర్జున్ కపూర్‌కి నిర్మాత రకుల్ ప్రీత్ సింగ్ భర్త జాకీ భగ్నానీకి షూటింగ్‌లో ప్రమాదం జరిగింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ ఆలస్యంగా వెల్లడించింది. అర్జున్ కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మేరే హస్బెండ్‌కి బీవీ'. ఈ సినిమాను రకుల్ ప్రీత్ సింగ్ భర్త జాకీ భగ్నానీ నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుపుకుంటుండగా.. షూటింగ్‌లో సెట్ పైకప్పు కూలిపోవడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో అర్జున్ కపూర్‌తో పాటు నిర్మాత జాకీ భగ్నానీకి గాయలు అయినట్లు సమాచారం. ఈ ప్రమాదంపై ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయిస్ అధ్యక్షుడు తివారీ స్పందిస్తూ షూటింగ్‌లో సెట్ పైకప్పు కూలిపోవడంతో ఈ ఘటన జరిగినట్లు వెల్లడించాడు. ఈ ఘటన జరిగి రెండు రోజులు అయ్యిందని.. అదృష్టవశాత్తూ, ఎవరూ తీవ్రంగా గాయపడలేదని తెలిపాడు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటామని భద్రతా కారణాల దృష్ట్యా ప్రస్తుతం ఆ ప్రదేశంలో షూటింగ్‌ను నిలిపివేసినట్లు తివారీ తెలిపాడు.

